# నీకు
# అవకాశము లేదు !



# నీకు అవకాశము లేదు

## ఎందుకనగా నీవు పాపివి

✱గలతీయులకు 3:22 "లేఖనము అందరిని పాపములో బంధించెను"

✱యెషయా 59:2 "మీ దోషములు మీకును మీ దేవునికిని అడ్డముగా వచ్చెను. మీ పాపములు ఆయన ముఖమును మీకు మరుగుపరచెను గనుక ఆయన ఆలకింపకయున్నాడు"

✱రోమా 3:10-12 "ఇందును గూర్చి వ్రాయబడిన దేమనగా—నీతిమంతుడు లేడు, ఒక్కడును లేడు, గ్రహించువాడు ఎవడును లేడు, దేవుని వెదకువాడు ఎవడును లేడు; అందరును త్రోవతప్పి ఏకముగా పనికిమాలినవారైరి, మేలు చేయువాడు లేడు, ఒక్కడైనను లేడు"

## నీకు అవకాశము లేదు, ఎందుకనగా నీవు పాపివని తీర్పు తీర్చబడితివి

✱రోమా 6:23 "ఎందుకనగా పాపమువలన వచ్చు జీతము మరణము

✱ప్రకటన 20:14 "మరణమును మృతుల లోకమును అగ్నిగుండములో పడవేయబడెను"

✱యోహాను 3:18 "ఆయనయందు విశ్వాసముంచువానికి తీర్పు తీర్చబడదు: విశ్వసింపనివాడు దేవుని అద్వితీయ కుమారుని నామమందు విశ్వాసముంచలేదు గనుక వానికి ఇంతకుమునుపే తీర్పు తీర్చబడెను" (యోహాను 3:18)

## యేసు క్రీస్తు నిన్ను రక్షించునని నమ్మక నీ నీతికార్యములనే నీవు నమ్మినయెడల నీకు అవకాశము లేదు.

✱తీతుకు 3.5 ''మనము నీతిని అనుసరించి చేసిన క్రియల మూలముగాకాక తన కనికరముచొప్పుననే...."

✷ఎఫెసీయులకు **2:8-9** "మీరు విశ్వసించినవారై కృ
చేత రక్షింపబడి యున్నారు. ఇది మీ వలన జరిగినదికాదు
దేవుని వరమే; అది క్రియలవలన కలిగినదికాదు గను
ఎవడును అతిశయపడ వీలులేదు"

✷రోమా **3:20** "ఏలయనగా ధర్మశాస్త్ర సంబంధమైన
క్రియలమూలముగా ఏ మనుష్యుడును ఆయన దృష్టికి నీతి
మంతుడని తీర్చబడడు, ధర్మశాస్త్రమువలన పాపమనగ
ఎట్టిదో తెలియబడుచున్నది"

కాగా నా స్నేహితుడా, దేవునివాక్యము బోధించుచున్న
ప్రకారము నీవు దేవునియెదుట అతిశయపడుటకు ఏ అవ
కాశము లేదు, కనుక నీకు నీవే ఎన్నడును సహాయము చేసి
కొనలేవు. అయితే కరుణాసంపన్నుడైన దేవుడు పాప పరి
హారార్థమైన యజ్ఞముద్వారా పాపితో మాట్లాడుచున్నాడు
ఈ పాప పరిహారార్థమైన యాగమునే ఆయన కుమారుడైన
యేసు క్రీస్తు నిర్వహించెను. ఆయన నిన్ను పాపములనుండి
విడిపించుటకై సిలువమీద చనిపోయెను.

**బైబిల్ దేవుని వాక్యమని నీవు నమ్మినయెడల అది అవ
కాశము కాదు, వాగ్దానమే**

✷**1** యోహాను **2:25** "నిత్యజీవము అనుగ్రహింతునన
నదియే ఆయన తానే మనకుచేసిన వాగ్దానము"

✷**1** యోహాను **5:13** "దేవుని కుమారుని నామమంద
విశ్వాసముంచు మీరు నిత్యజీవము గలవారని తెలిసికొను
నట్లు నేను యీ సంగతులను మీకు వ్రాయుచున్నాను"

✱యోహాను 1:12 "తన్ను ఎందరంగీకరించిరో వారికంద
రికి అనగా తన నామమునందు విశ్వాసముంచినవారికి దేవుని
పిల్లలగుటకు ఆయన అధికారము అనుగ్రహించెను"

✱మీరు యేసు క్రీస్తునొద్దకు వచ్చినప్పుడు వివిధములైన
అవకాశములు అదృశ్యమగును, ఎందుకనగా మీరు దేవుని
వాగ్దానములపై నిలుతురు.

✱తీతుకు 1:2 "ఆ నిత్యజీవమును అబద్ధమాడనేరని
దేవుడు అనాదికాలమందే వాగ్దానము చేసెను"

ఈ వాగ్దానమును నీవే అధికార పూర్వకముగా అడు
గుము

✱రోమా 10:13 "ఎందుకనగా—ప్రభువు నామమునుబట్టి
ప్రార్థన చేయువాడెవడో వాడు రక్షింపబడును"

అందువలన నీవు పాపివని ఎరిగి ప్రభువైన యేసు క్రీస్తు
నీ పాపముల నిమిత్తము మృతిబొందెననియు ఆయనను
ఆధారము చేసికొని ఆయన నీ స్వంతరక్షకుడనియు విశ్వ
సించుము. మరియు నిన్ను పరలోకమునకు చేర్చుకొనుమని
ఆయనను అడుగుము.

సూచన : మీరు ఈ కరపత్రమును చదివిన తరువాత
మీ తీర్మానమును మాకు తెలియజేయుడి. మేము మీకు
సత్య వేద పాఠములను ఉచితముగా పంపుదుము. మీ విరు
నామాను స్పష్టముగా వ్రాయండి.

ఫెలోషిప్ ట్రాక్ట్ లీగ్
తపాలుపెట్టె 4055, విజయనగర
బెంగుళూరు–560 040, ఇండియా

Tract No. 548 (Telugu)